క్లుప్తంగా

25, 26న మిట్స్‌లో అశ్వ్ ఫెస్ట్

కురబలకోట : అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 25, 26న జాతీయ స్థాయిలో అశ్వ్‌-24 పేరుతో టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. డ్యాన్సులతో ఆకట్టుకున్నారు. ఈనెల 25న కార్తికేయ సినిమా హీరో నిఖిల్‌తో పాటు మిమిక్రీ ఆర్టిస్టులు ఆర్‌జే సూర్య, 26న గాయకులు అర్జున్ విజయ్, సిందూజా శ్రీనివాసన్, ఎం.ఫర్జిక వస్తున్నట్లు తెలిపారు.

ఆదర్శ డిపోగా గుర్తింపు తీసుకురావాలి



మార్కెట్ టీం సిబ్బందిని సన్మానిస్తున్న డీఎం

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ-1 డిపోను ఆదర్శ డిపోగా గుర్తింపు తీసుకురావాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డిపో కార్యాలయంలో గేట్ మీటింగ్ జరిగింది. 2023-24 ఏడాదిలో శబరిమలైకు 17 బస్సులు తిప్పి అత్యధికంగా ఆదాయం తీసుకువచ్చారన్నారు. ఇందుకు సీఐ, ఎంఎఫ్, మార్కెట్ టీంలను అభినందించారు. వీరికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశ ప్రవేశ పరీక్ష

పెద్దతిప్పసముద్రం : స్థానిక మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శివ కుమారి శుక్రవారం పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసి మోడల్ స్కూల్‌లో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిమ్మనపల్లె : రెడ్డివారిపల్లి ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్షను ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కే.సత్యనారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇదివరకే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ లో హాల్ టిక్కెట్లు పొంది, పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 12 వరకు పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పీటీఎం తహసీల్దార్‌గా నరసింహారావు

పెద్దతిప్పసముద్రం : పీటీఎం తహసీల్దార్‌గా నంద్యాల జిల్లాకు చెందిన నరసింహారావు నియమితులయ్యారు. గత కొద్ది నెలల క్రితం నుంచి పీటీఎం తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోగా నియమితులయ్యారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయని తహసీల్దార్ పేర్కొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలు దూరం



వైద్యులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాల్మీకిపురం : ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను అరికట్టవచ్చునని ఇన్‌చార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ధైర్యంగా ఎదుర్కొంటూ పాటించాల్సిన జాగ్రత్తలు డెమో ప్రదర్శన చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజా బేగం, ఫైర్ సిబ్బంది బాబయ్య, శ్రీనివాసులు, రాజగోపాల్ నాయక్, మురళీ మోహన్ నాయక్, కిరణ్ బాబు, బలరాం నాయక్, చైతన్యకుమార్, శివ శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత హెచ్‌ఎం మృతికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : వాల్మీకిపురంకు చెందిన ఉర్దూ సాహితీవేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అమీర్ హుస్సేన్ మృతికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నివాళులర్పించారు. నాయక్ వీధిలో మృతుడి స్వగృహానికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ప్రగాఢసానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ విశ్రాంత హెచ్‌ఎం అమీర్ హుస్సేన్ అల్ మదద్ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జామియా మసీదు కార్యదర్శిగా కూడా సేవలందించారన్నారు.

అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కలికిరి : పల్లవోలు కస్పాలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కలకడ : బాలయ్యగారిపల్లె పంచాయతీలో ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి, తదితరులు

కలికిరి : గ్రామ గ్రామాన జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని పల్లవోలు గ్రామ పరిధిలోని పల్లవోలు కస్పా, పడమటపల్లి, పారప్పగారిపల్లి(లింగపల్లి), తూర్పుపల్లి, ద్వారకానగరం ప్రాంతాల్లో శుక్రవారం ఎమ్మెల్యే ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు ఇప్పుడున్న ప్రజా సంక్షేమ పథకాలు తిరిగి ప్రజల ఇంటి వద్దకే రావాలంటే తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పాలనను గ్రామ స్థాయికి తీసుకువచ్చి సచివాలయాలు, వలంటీరు వ్యవస్థతో నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పదవీ కాలంలో పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సేవలందించానన్నారు. కోవిడ్ కష్టకాలంలో ప్రజలను పట్టించుకోని ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ప్రజలను ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు. టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి మోసపూరిత అపద్ధపు హామీలిస్తున్నారన్నారు. పీలేరు ఎమ్మెల్యేగా తనను, రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ పద్మజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహమొహిద్దీన్, ఎంపీటీసీ సభ్యుడు రమణప్రతీప్‌రెడ్డి, సర్పంచ్‌లు బీబీ ఇస్తియాక్, వెంకటరెడ్డి, నాయకులు ఎంఆర్‌జీ, రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, జుబేర్‌అహ్మద్, లక్ష్మీనారాయణ, ఆనంద, జునేద్, జునేల్, మహేంద్రరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించండి

కలికిరి : పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిని ప్రజలు మరోసారి గెలిపించాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు చింతల శివానందరెడ్డి కోరారు. మండలంలోని గుండ్లూరులో ఆయన శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమితో జతకట్టిన టీడీపీకి ఓటు వేస్తే నేరుగా బీజేపీ ఓటు వేసినట్లేనని ముస్లిం మైనారిటీ సోదరులు గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీనాథరెడ్డి, జే.వెంకటరమణ, సురేష్, రౌనక్‌బాషా, జాహీద్, చాను, ఖాదర్‌బాషా, రౌనక్‌అలీ, షాజితుల్లా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు మరొక్క అవకాశం ఇవ్వండి

కలకడ : రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను ఇంటింటికి అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రిగా మరొక్కమారు అవకావం ఇవ్వాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల.శివానందరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ బాకివానివడ్డిపల్లె, ఝరిగడ్డపల్లె, బాలయ్యగారిపల్లె, హరిజనవాడ, ఇర్రివాండ్లపల్లె, ఆర్పింటెదిన్నె, తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీలేరు చింతల రామచంద్రారెడ్డికి, పివిమిథున్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, ఆర్‌వి, ప్రకాష్‌రెడ్డి, షావత్‌అల్లీఖాన్, కెఎస్‌మస్తాన్, జిలానీ, సిద్దయ్య, రవికుమార్, లక్ష్మన్న, నటరాజ్, ప్రదీప్‌రెడ్డి, సుల్తానీ, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

నల్లారి సోదరులకు ఓటమి తప్పదు

కేవీపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి నల్లారి సోదరులకు ఓటమి తప్పదని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గ్యారంపల్లె, మఠంపల్లె గ్రామ పంచాయతీల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లుగా సొంత నియోజకవర్గంలో కనబడని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఎన్నికలు రాగానే వచ్చారని విమర్శించారు. ఈ ప్రాంతానికి వచ్చీరాగానే పెద్దిరెడ్డి కుటుంబంపై లేని పోని ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమయ్యారన్నారు. ఆలయాలకు, మసీదులకు, చర్చిల అభివృద్ధికి ఎంత డబ్బులు సాయమందించారో ఈ ప్రాంత ప్రజలకు తెలుసునని తెలిపారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అప్పట్లో ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు అక్రమంగా కూడగట్టుకున్నారని ఆరోపించారు. మతతత్వ పార్టీతో కలసిన టీడీపీ, జనసేన పార్టీకి ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, సర్పంచ్‌లు రెడ్డెప్ప, సూర్యనారాయణరెడ్డి, రాజన్న, నాయకులు దాబాబాబు, యల్లారెడ్డి, కిషోర్‌కుమార్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రామకృష్ణ, సిద్ధారెడ్డి, గణి, సూరి, రవి, చిన్నప్ప, మోహన్, ద్వారకనాథరెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు మూడు నామినేషన్లు

మదనపల్లె : సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా 164-మదనపల్లె శాసనసభ నియోజకవర్గానికి రెండోరోజైన శుక్రవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన మాదిని భాస్కర్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషను దాఖలు చేశారు. ఉదయం 11.30 గంటల ప్రాంతంలో మాదినిభాస్కర్ తన నామినేషన్ పత్రాన్ని ఆర్వో హరిప్రసాద్‌కు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా..ఆర్వో కార్యాలయానికి చేరుకుని రెండుసెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత రెండురోజులకు మొత్తం 4 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐలు వలీబాషు, యువరాజ్, ఎన్.శేఖర్‌లు తమ సిబ్బందితో కలిసి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఆర్వోకు సహాయకులుగా తహసీల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, బాలాజీ, శ్రీనివాసులు వ్యవహరించారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

రామసముద్రం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కురిజల, ఆర్.నడింపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రవారం చేపట్టారు. గ్రామాల్లో ప్రజలు , మహిళలు ఆయనకు హారతులతో బ్రహ్మరథం పట్టారు. కురిజల పంచాయతీలోని వాల్మీకి మండల అధ్యక్షులు దొడ్డిపల్లి ఆనంద, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని తెలిపారు. గ్రామాల్లో రోజురోజుకు వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ పెరగడంతో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొందన్నారు. ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పిటిసి రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, భాస్కర్‌గౌడ్, హైదర్ వల్లి, మదనపల్లె భవ్య, ఆసుపత్రి డాక్టర్ సుబ్బారెడ్డి, చిప్పిలి జగనాథరెడ్డి, మయూర్‌రఘునాథ్‌రెడ్డి, నంద, ప్రకాష్, నరసింహులు, లోకనాథ్‌దీక్షిత్, మంజునాథరెడ్డి, జయరామిరెడ్డి, రెడ్డెప్ప, గెవన్న, సుజ్ఞానమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలికిరిలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

కలికిరి: మండల కేంద్రం కలికిరి గ్రామ పంచాయతీ పరిధిలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శనివారం గడప గడపకు ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపార. శనివారం సాయంత్రం 5గంటల నుంచి పొట్టేకులవారిపల్లి, అండేకురవపల్లి, హరిజనవాడ, కాలేజీ రోడ్డు ప్రాంతాల్లో ఆయన ప్రచారంలో పాల్గొంటారని, కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రమాదాల సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

రాయచోటి టౌన్: ఏవైనా అనుకొని సందర్భాలలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆపద నుంచి సురక్షితంగా బయటపడే ఆలోచన చేయాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో డెమో (ప్రదర్శన) నిర్వహించారు. అగ్నిప్రమాదాలు ఎక్కువగా వేసవి కాలంలోనే సంభవిస్తాయని తెలిపారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రి, ప్రైవేట్ ఆస్పత్రులలో, ప్రైవేట్ సంస్థలలో అనుకోని సందర్భాలలో అన్ని వేళ్లలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం రాయచోటి ఫైర్ స్టేషన్ అధికారి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి 9963737253, 08561251099కు నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం ఇళ్లలో గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలు తెలియచేసి కరపత్రాలను ప్రజలకు, సిబ్బందికి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బందితో పాటు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



మంత్రి పర్యటనపై నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మదనపల్లె నియోజకవర్గంలో జరగనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి పిలుపునిచ్చారు. సొసైటీకాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్మన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి పర్యటన విజయవంతంపై చర్చించారు. జనసమీకరణ, చేయాల్సిన ఏర్పాట్లపై కార్యాచరణ నిర్దేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం కుదురుచీమనపల్లెకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వస్తారన్నారు. అక్కడి నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి బైక్‌ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రం రామసముద్రంకు చేరుకుంటారన్నారు. అక్కడ బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారన్నారు. తర్వాత బయలుదేరి మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మదనపల్లె మండలం కట్టుబావి వద్దకు చేరుకుంటారన్నారు. తర్వాత రెక్కమాను, బొమ్మనచెరువు, పెంచుపాడు, కొత్తపల్లె, పెట్రోల్‌బంక్, రాగిమానుసర్కిల్‌లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రాగిమానుసర్కిల్ నుంచి 3,000 మంది యువకులతో బైక్‌ర్యాలీగా బయలుదేరి బెంగళూరు బస్టాండ్, టౌన్‌బ్యాంక్ సర్కిల్, చిత్తూరుబస్టాండ్ మీదుగా మిషన్ కాంపౌండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొంటారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనలో పెద్దసంఖ్యలో నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెలుగుచంద్ర, డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, దండుకృష్ణారెడ్డి, ఆనంద పార్థసారధి, బోర్‌వెల్‌మహేష్, లియాఖత్‌అలీ, హర్షవర్ధన్‌రెడ్డి, శరత్‌రెడ్డి, నాగరాజారెడ్డి, కత్తిరాజు, కోటూరిఈశ్వర్, మునిశేఖర్, సాయిశేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, మునిశేఖర్, అంజనేయులు, బుడ్డయ్య, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. అండగా నిలవండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్



ఎగువమాచిరెడ్డిగారి పల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్

నిమ్మనపల్లె : పేద ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమాన్ని తీసుకువచ్చి, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాం అండగా నిలవండి అంటూ వైఎస్సార్‌సీపీ మదనపల్లె అభ్యర్థి నిసార్ అహ్మద్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని రాచవేటివారిపల్లె పంచాయతీ ఎగువ మాచి రెడ్డి గారి పల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రచారం కోసం మొదటిసారిగా మండలానికి వచ్చిన నిస్సార్ అహ్మద్‌కు మండల సీనియర్ నాయకులు గారబురుజు రమణారెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి నిసార్ అహ్మద్ ఇంటింటికి వెళ్లి ప్రచార కరపత్రాలను అందజేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, శాసన సభ్యులుగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. మాట ఇస్తే వెనకడుగు వేయకుండా అమలు చేస్తారన్నారు.ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే అభివద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నతోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలిచి, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్పిపి కన్వీనర్ కే సదాశివరెడ్డి, ఎంపీపీ నరసింహులు,సర్పంచ్ సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు రమణారెడ్డి రఘునాథరెడ్డి, ఆర్ బి కే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డి వెంకటేష్, నాయకులు ఎస్ శ్రీనివాసులు రెడ్డి, బాబు రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజా, షావలి,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో తాగుబోతు వీరంగం

మదనపల్లె : మద్యం మత్తులో తాగుబోతు వీరంగం సృష్టించిన సంఘటన శుక్రవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మధ్యాహ్నం ఆసుపత్రి అత్యవసర విభాగానికి పుటుగా మద్యం తాగిన వ్యక్తి వచ్చాడు. తనవాళ్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ, వారు ఎక్కడ ఉన్నారో చెప్పాలని అత్యవసర విభాగంలో విధులు నిర్వహిస్తున్న నర్స్ అడిగాడు. ఆమె మీ వారి వివరాలు తెలపమని అడగగా, మద్యం మత్తులో నర్స్‌పై గట్టిగా అరుస్తూ విరంగం సష్టించాడు. ఆస్పత్రి అవుట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రఘు అతనికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా, కానిస్టేబుల్ పై సైతం దురుసుగా ప్రవర్తించాడు. తాను బీఎస్ఎన్ఎల్ ఉద్యోగినని తనను ఎవరు ఏమీ చేయలేరు అంటూ గట్టిగా అరుస్తూ అత్యవసర విభాగంలో గందరగోళం సష్టించాడు. దీంతో టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు కానిస్టేబుల్ ప్రయత్నించగా అతడు అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు.

ముస్లిం మైనారిటీలకు సీఎం జగన్ ప్రాధాన్యత



వైఎస్సార్‌సీపీ గెలుపును కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మైనారిటీలు

పీలేరు రూరల్ : ముస్లిం మైనారిటీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని పంచాయతీరాజ్ జిల్లా అభివృద్ధి సలహామండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. శుక్రవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీకు దివంగత నేత వైఎస్సార్ నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆయన బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కూడా ముస్లిం మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మరింత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ ముస్లింలంతా పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహమ్మద్ తమీమ్, స్టాంపుల మస్తాన్, జిలాని, షౌకత్, గడిబాషా, రియాజుల్లా, మునీర్, అబీద్, మసూద్, కాలనీ చిన్న, దావూద్, సయ్యద్‌బాషా, ఫైరోజ్, ముస్తఫ్, షారుఖ్, ఫయాజ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంపై విహరిస్తున్న స్వామివారు

మదనపల్లె సిటీ : శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీరామాలయంలో శుక్రవారం స్థానిక సొసైటీకాలనీలోని రథోత్సవం వైభవం జరిగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా రథోత్సవంపై ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు రామనామ స్మరణలతో రథాన్ని సొసైటీకాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, బెంగళూరు ప్రాంతాల్లో ఊరేగించారు. భక్తులు స్వామికి టెంకాయలు కొట్టి కర్పూరహారతులు సమర్పించారు. ఉదయం స్వామికి అర్చకులు నరసింహచారి పట్టాభిషేకం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణారావు, చంద్రశేఖర్‌రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవీపల్లె : మండలంలోని గోరంట్లపల్లెకు చెందిన 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీలో చేరినవారిలో పూజారి నాగరాజు, శెట్టిపల్లె వెంకటరమణ, ఆవుల జయరాం, కుంచపు శివ, ఆవుల భాస్కర్, కోటకొండ నాగరాజు, ఆవుల ముని. ముత్యం రెడ్డెప్ప, డేరంగుల మల్లికార్జున, గణేష్, సుధాకర్, రవి, రామాంజులు, రామకృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్, సహదేవ తదితరుల కుటుంబాలు ఉన్నాయి. పార్టీ నాయకులు రమేష్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడమే లక్ష్యం



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పీలేరు : వ్యాధులులేని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడం ఆరోగ్య సురక్ష లక్ష్యమని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలోని కావలిపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో 414 మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆస్పత్రులకు రెఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివయ్య, డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి, సిబ్బంది రమేష్‌బాబు, శ్రీనివాసులు, కృష్ణయ్య, కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్లు రాజీనామా



నిమ్మనపల్లె : ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందిస్తున్న వలంటీర్లు



పీలేరు: రాజీనామా చేసిన గ్రామ వలంటీర్లు



కలికిరి : రాజీనామా అనంతరం వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న పత్తేగడ వలంటీర్లు



పెద్దతిప్పసముద్రం : రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

నిమ్మనపల్లె : మండలంలోని 15 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిమ్మనపల్లె -12, తవళం -3, మొత్తంగా 15 మంది గ్రామ వాలంటీర్లు ఎంపీడీవో షాలేట్‌ను కలసి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా అందించామని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళిని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తమను ప్రజాసేవకు దూరం చేశారన్నారు. చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ రాజీనామాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ , వెంకటరమణారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

27 మంది ..

పీలేరు రూరల్ : మండలంలోని 5వ గ్రామ సచివాలయ పరిధిలో 27 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సంయుక్త తెలిపారు. శుక్రవారం 27 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా పత్రాలు పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవడానికే తాము రాజీనామా చేసినట్లు తెలిపారు.

కలికిరిలో..

కలికిరి : మండలంలో వలంటీర్లు తమ విధులకు మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పిస్తున్నారు. కలికిరి-2 గ్రామ సచివాలయం పరిధిలో 18 మంది, కలికిరి-3 పరిధిలో ఇద్దరు, పత్తేగడ గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 18 మంది వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేసి పత్రాలను ఆయా సచివాలయ కార్యదర్శులకు అందచేశారు. తామంతా వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయనున్నట్లు ప్రకటించారు.

వలంటీర్ల రాజీనామా

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరు గ్రామ సచివాలయ పరిధిలో పని చేస్తున్న 12 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని లిఖిత పూర్వకంగా ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డికి అందజేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యల కారణంగా తాము రాజీనామా చేసినట్లు వలంటీర్లు పేర్కొన్నారు.